నవభూమి
నల్లగొండ
అనుబంధం
శనివారం 02 నవంబర్,2024 పేజీలు:8
www.epaper.navabhoomi.in

సర్వే సామాగ్రిని పంపిణీ చేసిన అధికారులు

మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 1:- మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ఎన్యుమరేటర్లకు సామాగ్రిని తహసీల్దార్ ఎన్. హరిబాబు, స్పెషల్ ఆఫీసర్ ఎడిఎ బి. దేవ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ లు శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పంపిణీ చేశారు. మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో సుమారు 25,000 ఇళ్లు ఉండగా సుమారు 294 మంది ఎన్యుమరేటర్లకు సామాగ్రి అందజేశారు. సర్వే నమోదు పత్రాలు, పెన్నులు, ట్యాగ్లు, పెన్సిల్లు తదితర సామాగ్రి అందజేశారు. తొలుత వారినుద్దేశించి వారు మాట్లాడుతూ జాగ్రత్తగా సర్వే నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో టిపిఓ సోమయ్య, డిఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టీపిఎస్ అంజయ్య, హెల్త్ అసిస్టెంట్ ఎండీ.జాఫర్ అలీ, సాంబయ్య దయాకర్ రెడ్డిలున్నారు.

తక్కువ మంది హాజరు పట్ల సబ్ కలెక్టర్

అమిత్ ఆగ్రహం

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

రాజీవ్ భవన్
కాంగ్రెస్(ఐ)కార్యాలయం
మిర్యాలగూడ

మిర్యాలగూడ నవంబర్ 1:- మొదటి భారత మహిళా ప్రధాని కీ. శే ఇందిరాగాంధీ 40వ వర్ధంతి గురువారం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుంది అనంతరం పట్టణంలోని ఇందిరా గాంధీ గారి విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశపు తొలి ఏకైక మహిళా ప్రధాని ఇందిరా గాంధీ రాజకీయ జీవితం ఎంతో మందిని ప్రభావితం చేసిందన్నారు. ఆమె కుటుంబం అంతా దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప నాయకులన్నారు. వారి పరిపాలన చూసి ఆమెను అందరూ ఐరన్ లేడీ అని పిలుచుకునే వారన్నారు. నేటి మహిళలకు వారి జీవితం ఎంతో ఆదర్శమని అన్నారు. మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, మహబూబ్ అలీ, పి.రామలింగయ్య, పొదిల శ్రీనివాస్, ఎం.ఎ. సలీం, బెజ్జం సాయి, కాంతారెడ్డి, బసవయ్య గౌడ్, చాంద్ పాషా, రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ గంధం రామకృష్ణ, జలంధర్ రెడ్డి, చిలుకూరు బాలు, మాజి మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి సయిద్

మిర్యాలగూడ నవంబర్ 1:–హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు జరపాలని ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఎండి.సయిద్ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ 105 ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో భాగంగా గురువారం కారు జీపు అడ్డా వద్ద జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికవర్గంపై దాడికి పూనుకోవడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్రంలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాలకులు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ వలపట్ల వెంకన్న కారుజీపు అడ్డా సంఘం అధ్యక్షులు వినోద్ నాయక్, గోపాల్ నాయక్, అస్గర్ అలీ, బుచ్చి రాములు సైదులు, దేవర వెంకన్న, శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు

వాలిబాల్ రాష్ట్ర టోర్నమెంట్‌కు ఎంపికైన జస్వంత్‌ను సన్మానించిన జనయేత్రీ ఫౌండేషన్

వ్యవస్థాపకులు డాక్టర్ మునిర్

మిర్యాలగూడ నవంబర్1:–జనయేత్రి కుటుంబ సభ్యులు రాజబోయిన శ్రీనివాస్, రమాదేవిల కుమారుడు జశ్వంత్ సూర్యాపేట జిల్లా వాలీబాల్ టీంకి అండర్ -14 విభాగంలో నల్గొండ మేకల అభినవ్ స్టేడియంలో యాదాద్రి భువనగిరి నల్గొండ సూర్యాపేట ఉమ్మడి జిల్లా టోర్నమెంట్ కి ఎంపికైన సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ బుధవారం ఫ్రెండ్స్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనయేత్రి కుటుంబ సభ్యులు రమాదేవి కుమారుడు జస్వంత్ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. వాలీబాల్ క్రీడలో నైపుణ్యాన్ని చూపుతూ రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ కావటం సంతోష కరమని ఇంకా ఎన్నో అవార్డులు, మెడల్స్ సాధించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

క్షతగాత్రుడిని తన వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ నవంబర్ 1:– రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మానవత్వం చాటుకున్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు రెండు వాహనాలు ఢీకొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలతో పడిపోవడంతో అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ తన సిబ్బందితో కలసి గాయపడిన వ్యక్తిని తన వాహనంలో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు.

మిర్యాలగూడలో వైభవంగా దీపావళి వేడుకలు

మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 1:– మిర్యాలగూడ పట్టణం, మండలంలోని వివిధ వార్డుల్లో, వాడల్లో దీపాల పండుగ దీపావళిని గురువారం వైభవంగా, ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఇళ్లను రంగు రంగుల విద్యుత్ దీపాలు, ఇంటి ముందు ప్రమిదలు వెలిగించి పూజలు చేశారు. దేవాలయాల్లో 7భక్తులు, పిల్లలు, మహిళలు పిల్లలు పూజల్లో పాల్గొన్నారు. దీప కాంతుల మధ్య పిల్లలు, పెద్దలు భారీగా బాణసంచా కాల్చారు, మిఠాయిలు పంచారు. బాణ సంచా భారీగా కాల్చడంతో వాటి చప్పుళ్ళతో దద్దరిల్లింది. రాత్రి 11 వరకు బాణసంచా కాల్చారు. ఒకరికొకరు పండగ శుభకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయాసింహారెడ్డి, రేపాల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజి చైర్మన్ నాగలక్ష్మి భార్గవ్, మెరుగు రోశయ్యలు శుభాకాంక్షలు తెలిపారు.

మిర్యాలగూడ మున్సిపల్ సర్వే సూపర్ వైజర్లు తక్కువ మంది హాజరు పట్ల సబ్ కలెక్టర్ అమిత్ ఆగ్రహం

మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 1:– మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సూపర్ వైజర్లు 29 మందిలో 8 మంది హాజరు కావడం పట్ల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఏఆర్సి ఫంక్షన్ హాలులో జరిగిన మిర్యాలగూడ సబ్ డివిజన్ స్థాయి అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 నుండి ప్రారంభమయ్యే సర్వే విషయంలో సామాగ్రి పంపిణీ నుండి పర్యవేక్షణ ఉండాలని కోరారు. పద్ధతి ప్రకారం కార్యాచరణ ప్రణాళిక ఉండాలని ఆయన కోరారు. మిర్యాలగూడ మునిసిపాలిటీ కీలకమని సూపర్ వైజర్లు జాగ్రత్తగా నిర్వహించాలని కోరారు. పది ఇళ్లకు ఒక బ్లాక్ ఎన్యూమరెటర్ వారిపై సూపర్ వైజర్ పర్య వెక్షణ ఉండాలన్నారు. ప్రతి బ్లాక్ పై పర్యవేక్షణ ఉండాలని కోరారు. సర్వే పకడ్బందీగా పారదర్శకంగా, జాగ్రత్తగా చేయాలని ఆయన కోరారు. సమావేశంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, స్పెషల్ ఆఫీసర్లు ఎడిఎ బి.దేవ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ శ్రీనివాస్ రావు, డిటిదబ్లుఓ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ లు పాల్గొన్నారు.

లైంగిక దాడికి యత్నం

అవమానంతో పురుగుమందు సేవించిన మహిళ

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

మిర్యాలగూడ నవంబర్ 1:–వివాహిత ఇంట్లో ఉండగా అదే గ్రామానికి చెందిన వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించగా అవమానభారంతో పురుగుల మందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన మండలంలో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన గంట క్రిష్ణయ్య గత నెల 21న రాత్రి సమయంలో వివాహిత ఇంట్లో ప్రవేశించి భయపెట్టి లైంగిక దాడికి ప్రయత్నించారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంట పడడంతో పారిపోయాడు. అనంతరం మహిళ మనస్థాపంతో ఇంట్లో ఉన్న పురుగు మందు సేవించింది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితురాలు కుటుంబ సభ్యులు గత నెల 22న ఫిర్యాదు చేశారు. కేసు నమోదు కావడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధి సమక్షంలో రాజీ చేయడానికి ప్రయత్నించి విషయాన్ని గోప్యంగా ఉంచారు. అదే సమయంలో లైంగిక దాడికి ప్రయత్నించిన కృష్ణయ్య సైతం పురుగులమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. చికిత్స అనంతరం కృష్ణయ్య కోలుకున్నాడు. కానీ బాధితురాలు పరిస్థితి ఇంకా విషమంగానే ఉన్నది. లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిపై ఫిర్యాదు చేసిన రోజే కేసు నమోదు చేసి డిఎస్పీ ఆధ్వర్యంలో విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ శ్రేణులు

భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 01 పురపాలక కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పీఏ సిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, జిల్లా నాయకుల కోట మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి,మండల ,పట్టణ ప్రధాన కార్యదర్శులు చిలువేరు బాల నరసింహ, గునిగంటి మల్లేష్ గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండు రాజేశ్వరి, నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్,నోముల మాధవరెడ్డి, బండి కృష్ణ గౌడ్, కర్నాటి అంజమ్మ, మునుకుంట్ల బాలచంద్ర గౌడ్, ఐ యితే రాజు బిక్షపతి, పిసర్ల మహిపాల్ రెడ్డి, గరుస జంగయ్య, సరసాని నర్సిరెడ్డి, మన్నె పద్మా రెడ్డి, ఎండి మక్బుల్, పెద్దిరెడ్డి యాదగిరి,కలుకూరి శ్రీకాంత్ ,నోముల ఉపేందర్ రెడ్డి, రేవల్లి శ్రీనివాస్, గోదాసు అనిల్, బలం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నరసింహస్వామి కళ్యాణమహోత్సవం

మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 1:- మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సారధ్యంలో స్వాతి నక్షత్రం సందర్భంగా 726 సంవత్సరాల తర్వాత శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం నిర్వహించారు. సతీ సమేతంగా నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ.శరత్ పాల్గొన్నారు. వేలాది మంది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కె.శంకర్ నాయక్, డీ.స్కైలాబ్ నాయక్, రవితేజ, బంటు కిరణ్ , ఆలయ కమిటీ చైర్మన్ పొదిలి శ్రీనివాస్, దామరచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, గాలం వెంకన్న , రామలింగం ,సోము సైదిరెడ్డి, హతిరాంనాయక్, యూసుఫ్ పాల్గొన్నారు

ఘనంగా దీపావళి బాణాసంచా కాలుస్తున్న యువతులు

భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 01భూధాన్ పోచంపల్లి పురపాలక ,మండల వ్యాప్తంగా గురువారం దీపావళి పండుగ ఘనంగా నిర్వహించారు దుకాణ సముదాయాలు దీపావళి పండుగను పురస్కరించుకొని బంతిపూలతో సుందరంగా అలంకరించి లక్ష్మి పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం దుకాణాల ఎదుట ప్రత్యేకదీపాలంకరణ నిర్వహించి బాణాసంచా కాలుస్తూ పండుగలు పాల్గొన్నారు. మండల, పట్టణ వ్యాప్తంగా కేదారేశ్వర నోములను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.

మహిళలపై జరుగుతున్న అకృత్యాలను నిరసనగా ఐద్వా కొవ్వొత్తుల ర్యాలీ

మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 1:-మిర్యాలగూడ టూ టౌన్ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో చిన్నారులపై మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు నిరసనగా చిరుదివ్వలు వెలిగిద్దాం చిన్నారులను కాపాడుకుందాం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా టూ టౌన్ కార్యదర్శి పాదురు గోవర్ధన మాట్లాడుతూ దేశంలో చిన్నారులపై మహిళలపై దాడులు జరుగుతుంటే రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనయని ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులకు మహిళలకు రక్షణ భద్రత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకు రాళ్లు జానకి మాధవి శైలజ నిర్మల రేణుక శ్రీలత. సుజాత, ఫణి, మార్గవి రేణుక, శిల్ప పాల్గొన్నారు